teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 340 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 1 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు

### ఈ మేరకు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

### మే 1వ తేదీ నుంచి జూన్ 1 తేదీ వరకు వేసవి సెలవులు




హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు వచ్చేశాయి. తెలంగాణ ప్రభుత్వం నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు

మిగతా 2 లో



## గణనతోపాటు కులగణన

కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో



# టెన్త్ ఫలితాలు విడుదల



### పది ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఈసారి ఫలితాల్లోనూ బాలికలదే పైచేయి
- బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలది 94.26 శాతం
- 4,629 స్కూల్స్ 100% ఉత్తీర్ణత
- ఒక్క విద్యార్థి కూడా పాస్ కాని 2 పాఠశాలలు

తెలంగాణలో పదోతరగతి వార్షిక ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈసారి ఫలితాల్లోనూ బాలికలు సత్తా చాటి పది ఫలితాల్లో ఎప్పటిలాగే తమదే తిరుగులేని ఆధిపత్యమని నిరూపించారు.

## కర్రెగుట్టలపై భద్రతా బలగాలు భారీ ఆపరేషన్

ఈ ఆపరేషన్‌లో రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఘనవిజయం

డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో భద్రతా బలగాల తనిఖీలు



.. వివరాలు 2లో



## గ్రూప్ 1 వ్యవహారంపై వారంలోపు సమాచారం అందించాలి

టీజీ పీఎస్సీకి కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ

.. వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు

- రోజురోజుకు పెరుగుతున్న ఎండలు తీవ్రత
- ఓవైపు ఎండలు, మరోవైపు తీవ్ర వడగాలులు
- వాతావరణ శాఖ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ
- మరో మూడు రోజులు కురువనున్న వర్షాలు



.. వివరాలు 2లో

## కేంద్రీకృత పోర్టల్ వాహన్ సారథిలోకి తెలంగాణ రాష్ట్రం

సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో పైలెట్ ప్రాజెక్ట్... ప్రారంభమైన సారధి పోర్టల్



సికింద్రాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్రీకృత పోర్టల్ "వాహన్ సారథి"లోకి బుధవారం తెలంగాణ రాష్ట్రము చేరింది. సికింద్రాబాద్ లో ఉన్న ఆర్టీఓ కార్యాలయంలో పైలెట్ ప్రాజెక్ట్ గా సారథి పోర్టల్ ప్రారంభోత్సవం చేసారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వాహనదారులకు డిజిటల్ సేవలు

మిగతా 2 లో



## నూతన సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు

పదవీ విరమణ చేసిన శాంతికుమారి

## యాత్రికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్

శ్రీవారి దర్శనానికి భక్తుల కోసం సమ్మర్ స్పెషల్ ట్రైన్స్

ఎనిమిది ప్రత్యేక రైళ్లను సమ్మర్ కోసం ఏర్పాటు



02

## జనాభా లెక్కింపులో కుల గణనకు ప్రభుత్వం నిర్ణయం




.. వివరాలు 2లో



## గులాబీ పార్టీ అధినేతపై మండిపడ్డ సీఎం రేవంత్

02

కేసీఆర్ కాంగ్రెస్ ను విలన్ అనడాన్ని తీవ్రంగా తప్పు పట్టిన సీఎం

## టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో షాక్

### టీజీపీఎస్సీ అప్పీల్ ను సీజే ధర్మాసనం డిస్పోజ్

### జోక్యం చేసుకోలేమని స్పష్టం



హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 నియామకాల విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో షాక్ తగిలింది. రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాల విషయంలో సింగిల్ బెంచ్ ధర్మాసనం

మిగతా 2 లో



## రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్

యాసంగి ధాన్యం కొనుగోలుపై జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలుపై జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఉత్తమ్ కుమార్. ఈ సందర్భంగా

మిగతా 2 లో

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం






కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో ములుగుకు 8వ స్థానం

## జిల్లా డీఈవో జి పాణిని వెల్లడి

ములుగు జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం మార్చి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా నుండి 3134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3060 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97.64% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం అభినందనీయం అని వారు అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 3.19% అధికం. జిల్లాలో 1608 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 1560 మంది బాలురు ఉత్తీర్ణతతో 97.01% ఉత్తీర్ణత సాధించగా, 1526 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 1500 మంది బాలికల ఉత్తీర్ణతతో 98.30% ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానంలో ఉండగా ఈ విద్యా సంవత్సరం ములుగు జిల్లా ఎనిమిదో స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గారు హర్షం వ్యక్తం చేస్తూనే, ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి డీసీఈబి కార్యదర్శి, ఏసిజిఈ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను వారు అభినందించడం జరిగింది. ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారితో పాటుగా డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ అప్పని జయదేవ్ మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు నిరుత్సాహపడకుండా జూన్ మూడవ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబడతాయని దానికి మే 16వ తేదీలోగా ఫీజు చెల్లించాలని విద్యార్థులను మరియు ప్రధానోపాధ్యాయులను కోరారు. ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు రీ వెరిఫికేషన్ మరియు రీ కౌంటింగ్ కోసం అప్లై చేసినప్పటికీ వాటిపై ఆధారపడకుండా విధిగా సప్లమెంటరీ ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం అవ్వాలని అన్నారు.

# చెక్ బౌన్స్ కేసులను పరిష్కారానికి కృషి చేయాలి

## బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులతో సమావేశం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించాలనే ఉద్దేశంతో జూన్ 09 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించబోయే స్పెషల్ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున పరిష్కారం చేసేందుకు కృషి చేయాలనీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బ్యాంకులలో మరియు కోర్టులలో పెండింగులో ఉన్నటువంటి చెక్ బౌన్స్ కేసులను పరిష్కారం చేయడానికి బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులు కలిసిరావాలని అన్నారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడం నేటి అవసరం అని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి. శ్రావణ్ రావు, సీనియర్ న్యాయవాదులు మెరుగు రవీందర్, స్పెషల్ పి.పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, సి.హెచ్. రాజేందర్, కే.కవిత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి ప్రియాంక గారు, ఏ. జి. పి. ఇందరపు శివకుమార్ గారు, రేగుల రాకేష్, భూక్యా రమేష్ నాయక్, ఎస్. బి. ఐ మరియు ఐ. సి. ఐ.సి. ఐ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి

తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు

ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు

ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల




ములుగు జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారంనడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవా లని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉ ండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణపై కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్షా



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): రబీ ధాన్యం సేకరణ పై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల ఆహార శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం సేకరణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న, ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటని తెలిపారు. రానున్న 15, 20 రోజులు జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిలోనే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని, ఆకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎన్ పి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతున్నాయన్న సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడంలేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నదని, మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, డిఏఓ విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ ఏడి వెంకటేశ్వర్లు, తదితరులు.

# అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు మరువలేనివి

## నూతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ

## మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి




ఆత్మకూర్ ఏప్రిల్ 30 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తూంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం రోజు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత నవ సమాజానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత దండు అయ్యప్ప మాదిగ, అంబేద్కర్ యువజన రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, సత్యానంద్, కురుమన్న, నర్సింలు, తుంపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు చిన్నపాగ రమేష్, రవికుమార్ యాదవ్ ,గుడిసె వెంకటన్న ,అజపాగ మాసన్న, పరమేష్ ,రహమతుల తులసిరాజ్, నల్గొండ శ్రీను, మండ్ల రామకృష్ణ, గ్రామ పెద్దలు మొగిలన్న ,జయరాం, సత్యన్న, గట్టన్నా, రాజు, ఈశ్వర్ ,నీలన్న, పరుశురాం, పేతురు, రాములు, ఆంజనేయులు ,మన్యం, మహేందర్, కట్టేపల్లి అంబేద్కర్ యువజన సంఘ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి కుటుంబానికి ఇల్లు మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పలంకరణ వేడుకకు హాజరై ఆశీర్వధించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి



ఏటురునాగారం, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలానికి చెందిన ఏంపెల్లి పుష్పారాణి - సునీల్ కుమార్ దంపతుల పుత్రిక సహస్ర కు పుష్పలంకరణ వేడుక జరగగ వారి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి హాజరై అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి కుమ్మరి చంద్ర బాబు, టౌన్ ప్రెసిడెంట్ ఏంటి కాజా పాషా, కుమ్మరి చంద్రబాబు, మాదరి రామయ్య సిద్ధబోయిన రాంబాబు, కాళ్ళ రామకృష్ణ, గోస్కుల రాంబాబు, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, బండి లక్ష్మి, పెంచికల లక్ష్మి నారాయణ, పరికి వేణు, మున్నా, ఎర్రమనేని సతీష్, సురేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పానగల్ మండల టాపర్‌గా తస్లీమా బేగం



వనపర్తి తీన్మార్ న్యూస్ ఏప్రిల్ 30 : బుధవారం వెలువడిన తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటకు చెందిన MD. తస్లీమా బేగం 538 మార్కులు సాధించి పానగల్ మండల టాపర్‌గా నిలిచింది. ఆమెకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు. మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మీనిగా గిరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే చట్టం భూభారతి

## నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై అవగాహన సదస్సులలు

## కలెక్టర్ తో కలసి పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ లు ఎంపిడివో లు , పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ కార్మికుల పక్షపాతి

## కేంద్రం తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం



హనుమకొండ, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన కార్మిక సంఘాల నాయకులతో కలిసి బుధవారం రోజున విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం మే నెల మొత్తం మీ కార్మిక మాస ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది కూడా మే నెల మొత్తం కార్మిక మాసోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల చట్టాల పై అవగాహన కల్పిస్తూ హక్కుల సాధనకై ఉద్యమించనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. కరోనా కాలంలో సంఘటిత అసంఘటిత, రంగాల కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, నాయకుడు కేవలం కేసీఆర్ ని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, బీమా సౌకర్యం, నైపుణ్య శిక్షణను సైతం లో అందించడం జరిగిందని వివరించారు. ప్రతి ఏటా కార్మిక మాసోత్సవాల్లో భాగంగా కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్మిక మాసోత్సవాల సందర్భంగా మేడే రోజున వాడ వాడల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో అన్ని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం సైతం సదస్సును నిర్వహిస్తామని అన్నారు. కార్మికులకు కో ఆపరేటివ్ సొసైటీల ప్రాముఖ్యతను తెలిపి సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన మున్సిపల్ కార్మికులకు 25 వేల కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే 20 తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సర్వతిక సమ్మె జయప్రదం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 150 కి పెంచి... రోజు కూలి 350 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నిక హామీలు అయిన అంగన్వాడీ, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం బాకీ ఉన్న పెండింగ్ బిల్లులను సైతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల కటాఫ్ తేదీ 2014 తొలగించి... కొత్త పెన్షన్లను అందించాలి. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలి. భవన నిర్మాణ బోర్డు... కార్మికుల పెండింగ్ బిల్లును విడుదల చేయాలి. గిగ్ వర్కర్స్ కు బీమా సౌకర్యం కల్పంచాలని కోరారు. విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కాటాపూర్ రాజు, రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ, తేలు సారంగపాణి, రఘు, అరుణ్, రఘుపతి రెడ్డి, సిద్ధిక్, రవి, జయరాం, బాబు, రామ్మూర్తి, నరహరి, బిక్షపతి, కొండల్ రెడ్డి, సునిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్- 2 నియామక పత్రాలు అందజేత



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ నెంబర్ 25/2023 ద్వారా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన పోటీ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అధికారులు బుధవారం అందజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో భద్రాద్రి జోన్-iv పరిధిలో 45 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఏప్రిల్ 26వ తేదీన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను డిప్యూటీ డైరెక్టర్ ఎస్సి కులాల అభివృద్ధి శాఖ, డిడి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, డిడి గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ హనుమకొండ/ నోడల్ అథారిటీ భద్రాద్రి జోన్-iv చే టీజీపీఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులందరికీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ (తీన్మార్ న్యూస్): బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు శివ- కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి ణి బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోస్తుతో "పది"లమైన ఫలితాలు

## రాష్ట్రంలో జిల్లాకు మూడవ స్థానం

## ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అభినందనలు

## ఫలించిన విజయోస్తు లేఖ .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): ఈసారి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్రం లో మూడవ స్థానం లో నిలిచిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరిని, అలాగే కష్ట పడి చదివి ఉత్తీర్ణత సాధించి జిల్లా కి మంచి పేరు తెచ్చి పెట్టిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. పదవ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం విజయోస్తు కార్యక్రమంతో పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళిందని ఈ సందర్భంగా కలెక్టర్గుర్తు చేసారు. 98.81% తో ఉత్తీర్ణత సాధించడంతో .. రాష్ట్రం లో జిల్లా కి మూడవ స్థానం దక్కిందన్నారు. ఫలితాల్లో బాలికలదే హవా అని.. ఉత్తీర్ణతలో బాలురు 98.40%, బాలికలు 99.20% సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేసారని.. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి.. పరీక్ష లకు సంబందించి..జారీ చేసే ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేసారన్నారు. విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్‌కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దామ్మన్నారు. ప్రత్యేక తరగతుల తో పాటు... విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో అయితే కాస్త వెనుకబడి ఉంటారో... అలాంటి వారి పైన ప్రత్యేక దృష్టి పెట్టి.. ఆయా సబ్జెక్ట్ లో వారికి పట్టు వచ్చేలా చూసామన్నారు. సబ్జెక్టులన్నీ రివిజన్‌తోపాటు శిక్షణ, పరీక్షలు నిర్వహించి.. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు వారీగా రివిజన్ చేయించి..వారి సందేహాలను నివృత్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రతిక్షణం పరిశీలించారన్నారు. వెనక బడిన విద్యార్థులు సైతం చదువులో రాణించి వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా పక్కా ప్రణాళిక తో విద్యార్థులను సన్నద్దాం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి.. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని.. తొందరగా సిలబస్ పూర్తి చేసి..ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి.. స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించేలా ఉపాధ్యాయులకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు

**పదవ తరగతి విద్యార్థుల పైన కలెక్టర్ స్పెషల్ ఫోకస్**

అకాడమీక్ ఆరంభం నుంచే పదవ తరగతి విద్యార్థుల మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. సిలబస్ ఎంత వరకు అయ్యింది అని ఎప్పటికప్పుడు జూమ్ మీటింగ్ ద్వారా కలెక్టర్ సమీక్షించేవారు. వెనుకబడిన విద్యార్థుల మీద దృష్టి పెట్టారు. ప్రతీ నెల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల పురోగతి ని అడిగి తెలుసుకునే వారు అలాగే విజయోస్తు స్మార్ట్ మెటీరియల్ పేరు తో గణితం పుస్తకాన్ని ప్రతీ పదవ తరగతి విద్యార్థి కి అందించారు. ప్రతీ విద్యార్థిని ని...ప్రతీ ఉపాధ్యాయుడు దత్తత తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ప్రతీ మండలంలో ప్రేరణ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి.. తాను కూడా పాల్గొని.. విద్యార్థుల కు సబ్జెక్ట్ నిపుణుల ద్వారా ప్రోత్సహించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పదవ తరగతి పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు ఎలా సాధించాలి అనే దాని పై ప్రతీ విద్యార్థికి పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను అందించారు. పదవ తరగతి విద్యార్థులతో ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించి ముఖాముఖీ గా ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకునే వారు జిల్లాలో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించారు

**కలెక్టర్ ని కలిసిన విద్యా శాఖ అధికారులు**

పదవ తరగతి ఫలితాల్లో మూడవ స్థానం జిల్లా కి వచ్చినందున జిల్లా విద్య శాఖ అధికారులు క్యాంపు కార్యాలయం లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిసి స్వీట్ లు అందించి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ విజయోస్తు సంబరాలను మే 2 న నిర్వహించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు.

# నాలుగో బెటాలియన్లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



మామునూరు, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): మామునూరు నాలుగో బెటాలియన్లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం. మామనూర్ నాలుగు బెటాలియన్ లో ఏప్రిల్ 30న బెటాలియన్ నందు సయ్యద్ అబ్బాస్ హుస్సేన్, బి. భీమా ఏఆర్ఎస్ఐలుగా విధులు నిర్వర్తించి నేడు పదవి విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథి గా కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ హాజరు అయ్యి పదవి విరమణ పొందుతున్న సయ్యద్ అబ్బాస్ హుస్సేన్, బి. భీమాకి శాలువ కప్పి సన్మానించారు. తమ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్స్ లేకుండా పదవి విరమణ పొదుతున్నారని మరియు పదవి విరమణ తర్వాత తన కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్స్ క్రిష్ణ ప్రసాద్, వీరన్న, రిజర్వు ఇన్స్పెక్టర్స్ రవి, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం మండలంలో రైతు వేదిక వెనకాల విరిగిన రోడ్డు





కాటారం, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలో రైతు వేదిక వెనకాల కొత్తగా వేసిన సిమెంట్ రోడ్ బీట్లవారి పగిలిపోయింది దీనికి అధికారుల నిర్లక్ష్యం వల్లనే సిసి రోడ్ విరిగిపోయింది సిసి రోడ్ వేసి సంవత్సర కాలంలోనే అలా పగలు తేలి విరిగిపోవడం అధికారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డు విరిగిపోయింది. అధికారులు కాంట్రాక్టర్లకు రోడ్లు ఇచ్చే ముందు క్వాలిటీ మెయింటినెన్స్ చెక్ చేయకపోవడం వలన నాసిరకం రోడ్లు వేసి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని కాంట్రాక్టర్లు వారి స్వలాభం కోసం ప్రభుత్వ ధనాన్ని వారి ఖాతాలో వేసుకుంటున్నారని నాసిరకం రోడ్డు కావడం వల్ల ఎక్కువ రోజులు నిల్వ లేకపోయినా అధికారుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం అని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి నాసిరకం రోడ్డును వేసిన కాంట్రాక్టర్ పైన తక్షణమే చర్యలు తీసుకొని కూలిపోయిన రోడ్డును మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ సీఎం దొరకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు చూడలేక దుఃఖం

భూభారతి చట్టం దేశానికి

రోల్ మోడల్‌గా నిలుస్తుంది

భూభారతి అవగాహన సదస్సు

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల

మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి






దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్30(తీన్మార్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులు చూడలేక మాజీ సీఎం దొర కేసీఆర్ కు దు:ఖం వస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలోని జాతర మైదానంలో నిర్వహించిన చిన్న చింతకుంట %ఱ% కౌకుంట్ల మండలాల భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు.ఈ సందర్భంగా సదస్సుకు విచ్చేసిన మంత్రి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జియంఆర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..భూభారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గారు ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూభారతిని తీసుకొచ్చారన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని, సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్ కి, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్‌కు అధికారాలు కల్పించామని తెలిపారు.అదేవిధంగా గత ప్రభుత్వం కౌకుంట్ల మండలాన్ని పేరుకే ప్రకటించింది తప్ప అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పలేదని కావున కౌకుంట్ల మండలం లో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయం, పత్తి కొనుగోలు కేంద్రం మరియు దేవరకద్ర, కొత్తకోటలలో రెవెన్యూ సబ్ రిజిస్ట్రర్లు ఏర్పాటు చేయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గానికి ప్రస్తుతానికి ఒక సబ్ రిజిస్ట్రార్ ని మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

తదనంతరం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు.భూ భారతి చట్టం పేదలకు చుట్టమని తెలిపారు. భూ భారతి చట్టాన్ని 9 నెలలు, 18 రాష్ట్రాలలోని రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి,మేధావులతో చర్చించి మేథోమధనం చేసి రూపొందించామని అన్నారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ సర్కారు లక్ష్యమని తెలిపారు.గత ప్రభుత్వం నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య ధరణి చట్టాన్ని రూపొందించారని, ధరణితో రైతులు కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారని, ధరణితో ఏర్పడ్డ భూ వివాదాలన్నీ భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని తెలిపారు.15 రోజుల్లో 10,956 రెవెన్యూ గ్రామాల్లో గ్రామాధికారులను నియమిస్తామన్నారు.భూ సర్వేలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ పక్షాన ఉన్న 360 మంది సర్వేయర్లతో పాటు ప్రైవేటుగా 6 వేల మందికి శిక్షణ ఇచ్చి, లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా నియమిస్తున్నామని, పాస్‌బుక్‌లో సర్వే మ్యాప్ ఏర్పాటు చేస్తామని అన్నారు.రాబోయే ఐదేళ్లు 20 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు, తరతరాల నుంచి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించారు.భవిష్యత్తులో భూముల అమ్మకాల విషయంలో ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ చేసే అంశాన్ని చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. మా ప్రభుత్వం చేస్తున్న పనులు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, రాజీవ్ యువ వికాసం ద్వారా నియోజవర్గానికి మూడు నాలుగు వేల మంది యువతకు 50 వేల నుంచి 5 లక్షల వరకు సబ్సిడీ రుణాలు, 500 కే గ్యాస్ సిలిండర్, 21000 వేల కోట్లతో 25 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేసినందుకు కెసిఆర్ కు బాదేస్తుందా అంటూ ప్రశ్నించారు.దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువచ్చామని అన్నారు.అధికారులు మాట వినలేదని కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థ ను రద్దు చేశారని విమర్శించారు. పది రోజుల్లో గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.ధరణి 2020 చట్టం లో 9 లక్షల 26వేల మంది రైతులు వారి సమస్యలను ఆన్ లైన్ ద్వారా పిర్యాదు చేస్తే ఒక్కరికి కూడా సమస్య పరిస్కారం కాలేదని,అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పై మండి పడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలనికి పది మంది ని సర్వేలను పంపడం జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది ఉన్నారు.

## జగత్ పల్లి జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల మెరిసిన విజయం

వంద శాతం ఉత్తీర్ణతతో గ్రామంలో ఆనందోత్సాహం







పెద్దమందడి, ఏప్రిల్ 30 తీన్మార్ న్యూస్ : బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని జగత్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాగా మొత్తానికి మొత్తం గా అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ముంత తిరుపతయ్య కూతురు భువనేశ్వరి 543 మార్కులు. గౌనికాడి బాలరాజు యాదవ్ కూతురు పల్లవి 522 మార్కులు. నరసింహ కూతురు నందిని 504 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి. సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు..

## రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల సమస్యను పరిష్కరించాలి

కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్) : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో దింపేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నారని లారీల సమస్యను, గోదాముల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు సూచించారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారులు, పాల్గొన్నారు.

## పది ఫలితాలలో శ్రీవాణి హై స్కూల్ విజయ డంక

600 కు గాను 577 మార్కులు సాధించిన పూజ



ఆత్మకూర్ ఏప్రిల్ 30 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీవాణి హై స్కూల్ పదవతరగతి ఫలితాలలో 100 కోన శాతం ఉ త్తీర్త సాధించి మొదటి ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించింది. 600 మార్కుల గాను 577 మార్కులు పూజ సాధించింది. అలాగే ఎండి జావిద్ 571/600, ఎస్.నిఖిల్ 571/600, మణిచందర్ 570/600, మార్కులతో ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రథమ స్థానంలో నిలిచారు అని పరీక్షకు 84 మంది విద్యార్థులలో 500 కు పైగా 31 మంది విద్యార్థులు రావడం జరిగిందని పరీక్షకు 24 మంది విద్యార్థులు హాజరుకాగా 84 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత కావడం జరిగిందని 100 కు 100% రిజల్ట్ రావడం జరిగిందని ఈ ఫలితాల పట్ల పాఠశాల సలహాదారుడు డాక్టర్ రాములు ,పాఠశాల అడ్వైజర్ టీజీ విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ అభిలాష, వీ.లతా,గంగాధర్, హర్షం వ్యక్తం చేశారు. పది ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్30 (తీన్మార్ న్యూస్) : మహబూబ్నగర్ జిల్లా కురుమూర్తి వద్ద రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర ఐజేయు నాయకులు మధు గౌడ్, అహ్మద్ పాషా, మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష అభ్యర్థి బాలకృష్ణ. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని,కొత్త అక్రిడిటేషన్ కార్డులను త్వరగా మంజూరు చేయాలని కోరారు.మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 6న జరిగే ప్రెస్ క్లబ్ ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని వినతి పత్రం అందజేసిన ఐజేయు నాయకులు. సానుకూలత వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు.

## కాంట్రాక్టర్ల నిధుల దుర్వినియోగం.!

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్.



వనపర్తి తీన్మార్ న్యూస్ ఏప్రిల్ 30 : ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తూ నాణ్యత లోపించిన బిల్లులు చేయడం పట్ల పదో వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో నాగవరం గ్రామంలో టఫ్ఐడీసీ నిధులుతో చేపట్టే కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణాలు ప్రజలకు అసౌకర్యాలు కలిగిస్తున్నాయని అఖిలపక్షానికి విన్నవించడంతో అఖిలపక్షం నాయకులు పలు సమస్యలను సందర్శించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు సరైన ఎస్టిమేషన్ లేకుండా కాలువలు నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లు ఇష్టనుసారంగా ఇసుక లేకుండా డస్ట్ వేస్తున్నారని వాపోతున్నారని ఆయన తెలిపారు. మెయిన్ రోడ్లకు లింకులు లేకుండానే విడిచిపెట్టి వేస్తున్నారని ఆయన దుయబద్దారు. ఆయన వెంట అఖిలపక్షం ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బాధల పట్ల ప్రభుత్వ ధీమా గగుర్పాటు : మాజీ వ్యవసాయ శాఖ మంత్రి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ అలసత్వం.రైతుల పడిగాపులు



వనపర్తి, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్, సాగునీళ్ళ కొరత మధ్య కష్టపడి పండించిన యాసంగి ధాన్యం సకాలంలో కొనుగోలు జరగక, రైతులు ఐ.కే.పి, పి.ఏ.సి.ఎస్ వంటి కేంద్రాల వద్ద రోజులు గడుపుతున్నారు.

ధాన్యంలో తేమ ఉందని, తాళ్ళు ఉన్నాయని, గన్ని బ్యాగులు లేవని, లారీలు రాలేదని అధికారులు రోజుకో కారణం చెప్పి కొనుగోలు ఆలస్యం చేస్తుండటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. నాణ్యతలేని గన్ని బ్యాగుల వాడకంతో కూడా రైతులు ధాన్యంలో తరుగు కోల్పోతున్నారని, ఇదంతా ప్రభుత్వం నిర్లక్ష్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తూకం పూర్తయిన తరువాత కూడా ధాన్యం తరలింపు వరకు రైతులు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి తలెత్తిందని, అధికారులు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడం వల్ల రైతుల సమయం వృథా అవుతోందని వివరించారు. తక్షణమే మంత్రులు, అధికారులు స్పందించి మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కె.సి.ఆర్ హయాంలో రైతులకు అండగా ప్రభుత్వం ఉండేది, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో వారు హరిగోసా పడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఇమ్రాన్, నారాయణ నాయక్, మాజీద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన రాచాల



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్30(తీన్మార్ న్యూస్) దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్వాగతించారు.కులగణన కోసం గల్లీ నుంచి డిల్లీ దాకా ఎన్నో పోరాటాలు చేశామన్నారు.దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని,ఇటీవలే ఢిల్లీలో నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం తమతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారని గుర్తు చేశారు.తెలంగాణ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోదీ గారికి బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో త్వరలో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని వెల్లడించారు.




# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ది కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.

కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్ధాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్ధలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

## కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్



**కొత్తగూడెం,ఏప్రిల్ 30 :** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

## 'మే' డే శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30 : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే' డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. 'మే' డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు -2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు-, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

# వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

## వధూవరులను ఆశీర్వదించిన రేవంత్



తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

# ఊరొదిలి..ఉపాధికోసం పరుగు

## పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం


## హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ

**విజయనగరం,ఏప్రిల్ 30 :** విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాధలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాధలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

## అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం

**న్యూఢిల్లీ,ఏప్రిల్30 :** కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను



పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.


# పంజాబ్ ఘన విజయం..

## చెన్నైకు మళ్లీ పరాజయమే



వరుస పరాజయాలతో కునారిల్లుతున్న చెన్నై సూపర్ కింగ్స్ (%జుూఖ%) మరో అపజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్‌లో రాణించినప్పటికీ బౌలర్లు చేతులెత్తేయడంతో పరాజయం పాలైంది. 4 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ రోజు చెన్నైలోని స్వంత మైదానం అయిన చెపాక్ స్టేడియంలో (%జస్త్రవజుూఖబని 
ఘ- ుఅబఎ%) పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడింది (%జుూఖ జం ౖాదీఖూ%). ఈ మ్యాచ్‌లో పరాజయం పాలై ప్లే ఆఫ్స్ అవకాశాలను దూరం చేసుకుంది. చెన్నైకు వం- ుసగా ఇది మూడో పరాజయం

టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలో పంజాబ్ బౌలర్లు చెలరేగారు. 48 పరుగులకే మూడు వికెట్లు పడగొట్టి చెన్నైను బెంబేలెత్తించారు. అయితే ఆ దశలో ఆల్ రౌండర్ సామ్ కర్రన్ పంజాబ్ బౌలర్లకు అడ్డుగా నిలిచాడు. అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చెన్నైను ఆదుకున్నాడు. బ్రెవిస్ (32)తో కలిసి నాలుగో వికెట్‌కు 70కు పైగా పరుగులు జోడించాడు. బ్రెవిస్ అవుటైన తర్వాత సామ్ కర్రన్ మరింత రెచ్చిపోయాడు. యుజ్వేంద్ర ఛాహల్ ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి చెన్నైకు షాకిచ్చాడు. పంజాబ్‌ను మళ్లీ మ్యాచ్‌లోకి తీసుకొచ్చాడు. దీంతో చెన్నై ఆశించిన స్థాయి- ులో భారీ స్కోరు చేయలేకపోయింది. దీంతో చెన్నై 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌట్ అయింది. పంజాబ్ బౌలర్లలో ఛాహల్ నాలుగు, అర్ష్‌దీప్ రెండు వికెట్లు తీశారు. యన్‌సెన్, ఒమరజ్జీ, హర్‌ప్రీత్ బ్రార్ ఒక్కో వికెట్ తీశారు. 191 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఆ జట్టు ఓపెనర్లు శుభారంభం అందించారు. ప్రభ్ సిమ్రన్ (54), ప్రియాంశ్ ఆర్య (23) తొలి వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ప్రియాంశ్ అవుటైన తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో పంజాబ్ 19.4 ఓవర్లలో చెన్నై నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుని 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. చెన్నై బౌలర్లలో పతిరణ, ఖలీల్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు.



## ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

### రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి



ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

## ఫిల్ సాల్ట్ పై కోహ్లీ ఫ్యాన్స్ ట్రోల్

పీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో గెలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే ఆర్సీబీ ఇంత మంచి ప్రదర్శన చేయడానికి కారణం వాళ్ల ఓపెనర్లు. ఓవైపు విరాట్ కోహ్లీ యాంకర్ పాత్ర చేస్తుండగా, మ- రోవైపు ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. అయితే తాజాగా అతడి విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడి విమర్శలకు గురయ్యాడు. కోహ్లీ అభిమానులు అతడిని తెగ ట్రోల్ చేస్తున్నారు. 'ఓ సారి నువ్వు ఐపీఎల్ లో ఫ్రెండ్స్ ఉండరు అని చెప్పావ్ కదా.. మరి నువ్వు ఇప్పుడు విరాట్ తో ఓపెనింగ్ చేస్తున్నావు కదా, మీరు ఫ్రెండ్సా కాదా?'... 'అవును మేం కొలిగ్స్' అని ఫిల్ సాల్ట్ సమాధానమిచ్చాడు. 'అంటే కోహ్లీ ఫ్రెండ్ కాదు, కేవలం కొలిగ్ అని చెబుతున్నావ్ అంతే కదా' అని హోస్ట్ తిరిగి అన్నాడు. ఆ వెంటనే 'నేను ఎవరెవరితో కలిసి క్రికెట్ ఆడానో వాళ్లంతా నా ఫ్రెండ్స్. ఈ ఇంటర్వ్యూలో మీకు ఎక్స్ ట్రా స్టఫ్ ఇవ్వాలనుకోవట్లేదు, అందుకే ఇలా చెప్పాను' అంటూ మళ్లీ తిరిగి సమాధానమిచ్చాడు. అయితే ఫిల్ సాల్ట్ చెప్పిన ఈ సమాధానం కొంతమంది క్రికెట్ అభిమానులకు, కోహ్లీ ఫ్యాన్స్ కు నచ్చలేదు. ఫ్రెండ్ కాదు కేవలం కొలిగ్ అని అంటావా అంటూ విమర్శిస్తున్నారు. సాల్ట్ ను మెగా వేలంలో ఆర్సీబీ రూ.11.5 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ సీజన్ లో అతడు మంచి ఫామ్ లో ఉన్నాడు. ఆడిన 9 ఇన్నింగ్స్ లో 168.30 స్ట్రైక్ రేటుతో 239 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలానే విరాట్ కోహ్లీ కూడా జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఆడిన 10 ఇన్నింగ్స్ లో 63.28 సగటు, 138.87 స్ట్రైక్ రేటుతో 443 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా... నాలుగు ఛేజింగ్ లో వచ్చినవే. ఇంకా ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ టాప్ లో ఉన్నాడు.





## ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై చెప్పే సమయం వచ్చేసింది

### అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు

చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయ- సులోనూ కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్ రిటైర్మెంట్‌పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్‌పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్‌లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్?పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్‌కు, ఐపీఎల్‌కు ధోనీ ఒక ఐకాన్ లాంటివాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్‌లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్?లో ఏం చెయ్యాలో అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్ క్రికెట్‌కు ఐకాన్‌లాంటివాడివి. లవ్‌యూ' అని గిల్‌క్రిస్ట్ పంజాబ్‌తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు.కాగా, ప్రస్తుత సీజన్?లో చెన్నై పలవంగా ఆడుతోంది. తొమ్మిదింట రెండే విజయాలతో పాయింట్ల పట్టికలో చిట్ట చివరగా ఉంది. దీంతో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు కష్టమే!



## కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

ఐపీఎల్ అంటే ఉత్కంఠ మ్యాచ్?లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్?లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్?కతా నైట్?రైడర్స్? మ్యాచ్?లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్?ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్?తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్? క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ ఆశ్చర్యానికి లోనయ్యాడు. ఆయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్?కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. ?డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్?కతా 20 ఓవర్లలో 204-9 స్కోర్ చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36) రాణించారు. గుర్బాజ్ (26), నరైన్ (27) వేగంగా ఆడారు.



## నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

### శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.



## నాని హీరోయిన్‌కి ఆ బాధ లేదట!

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్ 3' విడుదలకు సిద్ధం అయింది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమాలో నానికి జోడీగా కేజీఎఫ్ స్టార్ శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటించిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఈ అమ్మడు హిట్ 3 తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హిట్ 3 సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో మరిన్ని సినిమాల్లో నటించాలని ఆశ పడుతోంది. ఇటీవల హిట్ 3 సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను చెప్పుకొచ్చింది. నానితో వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. అంతే కాకుండా కేజీఎఫ్ సినిమా గురించి కూడా స్పందించింది. మీడియా సర్కిల్స్‌లో కేజీఎఫ్ సినిమాలో ప్రాముఖ్యత లేని పాత్రలో నటించడం వల్లే శ్రీనిధి శెట్టికి ఆఫర్లు రావడం లేదు అనే ప్రచారం జరిగింది. కేజీఎఫ్ వంటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత కూడా ఈ అమ్మడు పెద్దగా ఆఫర్లు దక్కించుకోవడం లేదంటే ఆమెకు ఆ సినిమా తెచ్చి పెట్టిన గుర్తింపు ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. కేజీఎఫ్ సినిమాలో నటించకుండా ఉండి ఉంటే శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లో చాలా సినిమాలు చేసి ఉండేది అనేది కొందరి అభిప్రాయం. తాజాగా హిట్ 3 సినిమా ప్రమోషన్‌లో భాగంగా శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ కేజీఎఫ్ సినిమాలో నటించడం వల్ల కెరీర్‌కి స్పీడ్ బ్రేకప్ పడింది అంటూ వస్తున్న వార్తలపై స్పందించింది. తాజా ఇంటర్వ్యూలో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ... కేజీఎఫ్ సినిమా అనేది తన పెద్ద డ్రీమ్ ప్రాజెక్ట్. ఆ సినిమాలో నటించడం అనేది చాలా పెద్ద అచీవ్‌మెంట్. ఆ సినిమాలో నటించినందుకు ఎప్పుడూ బాధపడలేదు. ఆ సినిమాలో నటించకుండా ఉంటే బాగుండేది అని నేను ఎప్పుడూ అనుకోలేదు. కేజీఎఫ్ వంటి ప్రాజెక్ట్‌లో భాగం అయినందుకు ఎప్పుడూ సంతోషంగానే ఉంటాను. ఆ సినిమా గొప్ప విజయం సాధించిన నేపథ్యంలో తన కెరీర్‌లో ఎప్పటికీ మరచిపోలేను. హీరోయిన్‌గా ఆ సినిమాలో కనిపించింది ఎంత సమయం అనేది లెక్కలు వేసుకోలేదు. ముందు నుంచే ఆ సినిమాలో నా పాత్ర గురించి తెలుసు. కనుక సినిమా విడుదల తర్వాత నేను ఎక్కువగా ఆలోచించలేదు అంది.



## ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు.



## జైలర్-2లో రజనీతో బాలయ్య

### కోలీవుడ్‌లో తాజా చర్చ

జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

## నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463